# పతంగి

పతంగులు ఎగురుతున్నాయి. చిన్నవి, పెద్దవి— పైకి, ఇంకా పైకి గిరికీలు తిరుగుతూ ఎగురుతున్నాయి. పేంచీలు పడుతున్నాయి. కొన్ని తెగిపోయి గాలిలో అలా అలా తేలిపోతున్నాయి. కొందరు పిల్లలు వాటిని పట్టుకోవడానికి పరుగెడుతున్నారు. గెలిచినవారు గర్వంగా, కేకలువేస్తూ నవ్వుకుంటున్నారు.

చిట్టిగాడికి పిచ్చెక్కినట్లవుతోంది. అందరిలా తనూ గాలిపటం ఎగరెయ్యాలి. అన్నింటిని "అఫా" చెయ్యాలన్న కోరిక ఆ పసిహృదయంలో తుపానులా చెలరేగుతోంది.

"అమ్మా! పతంగులు ఆడుకుంటానే" అన్నాడు తల్లి దగ్గరికెళ్ళి.

బదులుగా ఆమె కసురుకుంది, "తింటానికి తిండి లేదుగానీ, నీకు పతంగి ఎక్కడ్నుంచి తెచ్చేనురా"...అంది.

చిట్టిగాడు మౌనంగా మెయిన్‌రోడ్ మీదికి వచ్చాడు. మనసులోని కోరిక గుర్రంలా పరుగెడుతోంది.

"ఈ రోజు ఎలాగైనా సరే గాలిపటం ఎగరేయ్యాల్సిందే" అని మనసులో దృఢంగా నిశ్చయించుకున్నాడు. కానీ ఎలా? దానికోసం తన దగ్గర డబ్బులు లేవు. డబ్బు! పైసలు!! తన కోరిక తీరాలంటే అవి సంపాదించాల్సిందే. ఎలా? ఆలోచిస్తున్న చిట్టిగాడి కళ్ళు రోడ్ ప్రక్కన అడుక్కుంటున్న బిచ్చగాడిపైన పడ్డాయి.


దారినపోయే వాళ్ళందరూ వాడిముందు పైసలు పడేస్తూ వెళ్తున్నారు. చిట్టిగాడికి ఓ ఆలోచన తట్టింది. ఎగిరి గంతేశాడు.

ఓ గంటసేపు చడీ చప్పుడు లేకుండా అతని ప్రక్కన కూర్చున్నాడు. పైసలు. పదిపైసలు. ఎండలో మిలమిల మెరుస్తున్నాయి. అంతకంటే ఎక్కువ చిట్టిగాడి కళ్ళు మెరిసిపోయాయి.

సావిత్రి మోహన్‌హరి

చిట్టిగాడు మెల్లిగా పైసల్ని పోగువేశాడు. "అబ్బో, పైసలు బాగానే పడ్డాయ్" అనుకున్నాడు. పైసల్ని జేబులోసుకుని పరుగు లంఘించాడు. కొట్టు దగ్గరికెళ్ళాడు. చక్రీ కొన్నాడు. దారం కొన్నాడు. మాంఛి "ఖీంచ్ కట్" మాంజాని కొన్నాడు. దాన్తోబాటు "గుడ్డి లంగోట్" పతంగిని కొన్నాడు.

చిట్టిగాడి చేతిలో పతంగి ఎగురుతోంది. అప్పటికే అతని చేతిలో నాలుగు పతంగులు అఫా అయిపోయాయి.



అప్పుడే వెనకాల్నుంచి మరో పెద్ద పతంగి ఎగురుతూ వచ్చింది. "దీనమ్మ. దీన్నిగూడా అఫాచేసి నా తడాఖా చూపించాలి" అనుకుంటూ తన పతంగ్‌ని దానివైపుకి మళ్ళించాడు.

పేంచి పడింది. చిట్టిగాడు ఢీల్ వదులుతున్నాడు. ప్రత్యర్థి సేరుకి సవాసేరులా దారాన్ని మరింత ఢీల్ వదిలేస్తున్నాడు. ఇద్దరి మాంజాలు ఒకేలా ఉన్నట్లున్నాయి.

చిట్టిగాడికి రోషం పుట్టుకొచ్చింది. ఉన్నట్లుండి దారం సరాసరా లాగేశాడు.

పతంగ్ అఫా అయింది. అది చిట్టిగాడి పతంగి! వాడికి ఏడ్పు వచ్చేసింది. మళ్ళీ పతంగి కొనాలంటే వాడిదగ్గర డబ్బులు లేవు. అందుకే వాడు గబగబా దారాన్ని చుట్టుకుని గాలిలో ఎగిరిపోతూ, తేలిపోతున్న తన పతంగి వెనకాల పరుగెత్తాడు.

పతంగి మేడలు, మిద్దెలు, రోడ్లు దాటుతూ తేలిపోతోంది— చిన్నారి మేఘంలా, ఎండుటాకులా.

చిట్టిగాడు పట్టుదలతో దాని వెనకాలే పరుగెడుతున్నాడు.

పతంగి ఉన్నట్లుండి "గోత్" కొట్టింది. సరాసరి గుడ్డివాడి వడిలోకెళ్ళి వాలిపోయింది.

చిట్టిగాడికి ఆశ్చర్యం, భయం, ఆందోళన అన్నీ ఒకేసారి కలిగాయి. తన పతంగి అఫా అయింది. అయితే అయింది. కానీ పోయి పోయి అది బిచ్చగాడి వొడిలో వాలిపోవటమేమిటి? ఇదంతా దేముడు వేసిన పనేనా? తను ఎవరి దగ్గరైతే పైసలు దొంగలించి పతంగి కొన్నాడో, చివరికి అది అతని దగ్గరికెళ్ళింది.

అయినా చిట్టిగాడు ఆశ వదులుకోలేదు.

"తాతా! ఆ పతంగ్ నాది. ఇచ్చేయ్" అన్నాడు.

గుడ్డివాడు పతంగిని సున్నితంగా తన గుండెలకి హత్తుకున్నాడు. అదెక్కడ విరిగిపోతుందోనని భయంతో అతని చేతులు వణుకుతున్నాయి.

"నేనివ్వను. ఇప్పుడీ పతంగ్ నాది. నేనివ్వను" భయంగా, పిచ్చిపిచ్చిగా అరిచాడతను.

"కాదు, ఆ పతంగ్ నాదే. ఇచ్చేయ్.."

"బాబూ. ఈ పతంగిని అడక్కు. నేనివ్వను. తల్లీ దండ్రులులేని నా మనవడు పతంగాలు ఆడుకుంటానంటే పొద్దున్నుంచి వాడికోసం అడుక్కుంటున్నాను. ఎవరో నా డబ్బులన్నీ కాజేశారు. చూశావా? దేవుడు నా దిక్కే వున్నాడు. నా మనవడికోసం ఆకాశం నుంచీ భగవంతుడిచ్చిన పతంగిది... నేనివ్వ నంటే నేనివ్వను. అంతే.''

ముసలివాడు, గుడ్డివాడు, బిచ్చగాడైన అతని మొఖంలో ఆత్రం, ఆందోళనతో బాటు సంతోషపు విరురేఖలు తాండవిస్తు న్నాయి.

అతను పతంగిని గుండెలకు హత్తుకుని ''ఇది నా మనవడికోసం'' అని గొణు క్కుంటూ, తడుముకుంటూ వెళ్ళిపోతుంటే విట్టిగాడు విత్తరువులా నిల్చుండిపోయాడు.

## భారత్‌లో కిడ్నీ మార్పిడి వల్ల మలేషియన్లకు ఎయిడ్స్

భారతదేశంలో కిడ్నీ మార్పిడి వేయించు కున్న తర్వాత ముగ్గురు మలేసియన్లకు ఎయిడ్స్ వ్యాధి సోకినట్లు తెలిసిందని, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన వేసింది. వీరిలో ఇద్దరు బొంబాయి లోనూ, ఒకరు మద్రాసులోనూ కిడ్నీ ఆపరేషన్లు వేయించుకున్నారు. భారత దేశంలో ఆపరేషన్ వేయించుకున్న వారి ఆరోగ్య స్థితి పరీక్షిస్తుండగా వారిలో ఎయిడ్స్‌కి దారితీసే వైరస్ ఉందని గుర్తించినట్లు ప్రకటన తెలిపింది. బొంబాయిలో కిడ్నీ ఆపరేషన్ వేయించుకున్న నలుగురికీ ఎయిడ్స్ వైరస్ సోకిందని, వారిలో ఇద్దరు మరణించారనీ అందిన దరిమిలా ఆ రోగుల్ని పరీక్షించటం జరిగింది. 1975 నుంచి భారతదేశంలో 450 మంది మలేసియన్లు కిడ్నీ ఆపరేషన్లు వేయించుకున్నారని మంత్రిత్వశాఖ తెలిపింది.

— సన్

## అతి ఖరీదైన చేతి గడియారం


1806లో నెపోలియన్ తన ప్రేమ కానుకగా వజ్ర వైఢూర్యాలు పొదిగిన అపురూప మైన వాచీని తన ప్రియురాలు జోస్‌సైన్‌కు బహూకరించాడు. ప్రపంచంలోని వాచీలో దీనిని అత్యంత ఖరీదైనదిగా చెప్పుకుంటారు.

— సన్


# మయూరి పాఠకులకు ప్రత్యేకం

## ఉచితంగా అదృష్ట రత్నం పొందండి

గత కొన్ని నెలలుగా 'అదృష్టం చెప్పే రత్నాలు' శీర్షిక అందించిన ప్రముఖ సంఖ్యాశాస్త్ర మెజీషన్, హిప్నాథెరపిస్ట్ 'దైవజ్ఞరత్న' శ్రీ వి. ఆనంద్ గారు మీ సమస్యలు పరిష్కరించుకోవ డానికి జవాబు మొదటి వ్యక్తికి (లక్కీ డిప్ ద్వారా) ఉచితంగా రత్నం ఇస్తారు. మిగిలిన ఇద్దరు వ్యక్తులకు రత్నం సగం ధరకు ఇవ్వ బడుతుంది. ఈ అదృష్టం చెప్పే రత్నాలు శీర్షిక ప్రయోజనాత్మకంగా ఉందని అనేక మంది ఉత్తరాలు వ్రాసారు, వ్రాస్తున్నారు. మయూరి పాఠకులకు తమ సమస్యలను పరిష్కరించుకోవ డానికి ఏ రత్నము ధరించవలెను అన్న విష యాన్ని తెలియ వేయడానికి నిశ్చయించాం. కావున ఉచితంగా రత్నమును పొందగోరు పాఠకులు తన పేరు, పుట్టినతేది, స్థలము, జన్మరాశి పంపించనవో సంఖ్యా శాస్త్రము ప్రకారం లెక్క గట్టి పంపడం జరుగు తుంది.



దైవజ్ఞరత్న వి. ఆనంద్,
మెజీషియన్, హిప్నాటిస్ట్, సంఖ్యాశాస్త్ర
1–8–518/6, రత్నకేఫ్ పైన,
చిక్కడపల్లి, హైదరాబాద్ – 20

మీరు మీ సమస్యలను వ్రాస్తూ ఈ క్రింది కూపను జత చేసి పంపండి.

ఉచితంగా రత్నమును పొందే లక్కీ కూపను

పేరు ..........................................

పుట్టినతేది: ..........................................

సమయం: ..........................................

స్థలం (రాశి): ..........................................

మీ అడ్రసు: ..........................................

పంపవలసిన విరునామా:
లక్కీ స్టోన్
కేరాఫ్ మయూరి వీక్లీ
5–8–55/ఎ,
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్: 500 001